కర్నూలు | నంద్యాల
వార్త
6 సెప్టెంబర్ , 2023 బుధవారం పేజీలు 4


## మొక్కుబడిగా సాగిన సర్వసభ్య సమావేశం

**తుగ్గలి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**
ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆదెమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 23మంది సర్పంచ్‌లకు గాను కేవలం ఒకేఒక్క సర్పంచ్, 18మంది ఎంపిటిసిలకు గాను 10మంది ఎంపిటిసిలు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. కనీసం అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు కూడా ఈ సమావేశానికి రాకపోవడం గమనార్హం. అలాగే సర్వసభ్య సమావేశానికి విద్యుత్, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్, పిఆర్, హౌసింగ్, ఆర్‌అండ్‌బి, పశువైద్య శాఖల అధికారులతో పాటు మరిన్ని శాఖల అధికారులు ఈ సమావేశానికి గైర్హాజర య్యారు. ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు ఈ సమావేశంలో లేకపోవడంతో కుర్చీలు ఖాళీగా కనిపించి సమావేశం చప్పగా సాగింది. మండల సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు అరకొరగా హాజరు కాగా గత రెండు, మూడు మీటింగుల నుంచి ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంతో తమ సమస్యలను ఎవరికి విన్నవించాలంటూ సర్వసభ్య సమావేశానికి హాజరైన పలువురు



ప్రజాప్రతినిధులు అధికారులపై మండిపడ్డారు. ప్రజాసమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి మార్గం చూపాల్సిన సమావేశాలు ఎలాంటి తీర్మాణాలు అజెండాలు లేకుండ ఇలా మొక్కుబడిగా సాగుతుండడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో సర్వసభ్య సమావేశానికి గైర్హాజరవుతున్న ఆయా శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీశైలదేవస్థానం ఈఓ.. లవన్న బదిలీ..!

**: శ్రీశైలం నూతన ఈఓ గా పెద్దిరాజు**
**: ఉత్తర్వులు జారి చేసిన ప్రభుత్వం**



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్05, ప్రభాతవార్త**
శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాదికారి సుదనకుంటా లవన్నను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తు ఉత్తర్వులను వెలువరిచింది. కాగా ఈయన శ్రీశైలం ఈఓ గా రెండు సంవత్సరాల పాటు విధులను నిర్వర్తించడం జరిగింది. ఈయన శ్రీశైలందేవస్థానంలో పరిపాలన దక్షుణిగా, ఎన్నో ఎండ్ల తరబడి పరిస్కారంకాకుండా ఉన్నా క్షేత్రం లోని సమస్యలను పరిస్కరించడం జరిగింది. అదే విదంగా దేవస్థానం లో పలు అబివృద్ది కార్యక్రమాలను చెప్పట్టడం జరిగింది. క్షేత్రపాలనలో పట్టు సాదించి సహచర ఉద్యోగుల మన్నన్నలు పొందారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 మంది డిప్యూటి కలెక్టర్లను బదిలీ చేస్తు ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారి చేసారు. ఈక్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం నూతన ఈఓ గా పెద్దిరాజును నియమిస్తు ఉత్తర్వులను జారి చేసింది. ఈయన గతంలో వెస్ట్‌గోదావరి, అనంత పురం, కడప జిల్లాలల్లో విధులను నిర్వర్తించడం జరిగింది.



## చదువుతో పాటు.. ఉన్నత విలువలు నేర్పించే దిశగా చర్యలు

**కర్నూలు విద్య, సెప్టెంబరు 5, ప్రభాతవార్తః**
ఉపాధ్యాయులు వారికి నిర్దేశించిన సమయంలో వారికి విద్యను అందజేయాలన్నారు. విద్యార్థులకు అనుగుణంగా బోధన తీరును కూడ మార్చుకొని విద్యార్థులకు అవసరమైన విద్యను బోధించాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎ ర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్ద పీట వేశారన్నారు. విద్య నేర్చుకున్న విద్యార్థి కుటుంబానికి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరుత తీసుకురావాలని, అందుకొరకు మన ముఖ్యమంత్రి విద్యార్థులకు విద్యను అస్త్రిగా అందిస్తున్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలే మార్చేశారు. పాఠశాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు. సమాజంలో గౌరవమైన వృత్తి అంటే ఒక ఉపాధ్యాయ వృత్తి అన్నారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలను మంచిగా తీర్చిదిద్దిరని పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పథకం ద్వారా విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యత గల భోజనం అందిస్తున్నారని పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వైయస్‌ఆర్ కంటి పథకం ద్వారా ప్రతి విద్యార్థికి కంటి పరీక్షలు జరిపించి దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలు కూడ అందేలా చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఎంతగానో కృషిచేశారన్నారు. ప్రతి విద్యార్థులు తమ జీవితంలో ఉత్తమ విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయున్ని ఎప్పటికి మరిచిపోలేరన్నారు. ఉపాధ్యాయులు కూడ ఎంతో దూర ప్రయాణాలు చేసి విద్యార్థులకు విద్యను బోధించడం జరుగుతుందన్నారు. నగర మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని



మనం ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటునామన్నారు. రాధకృష్ణ ఒక ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తు రాష్ట్రపతి స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరి జీవితంలో గురువు ఉంటారని వారే విద్యార్థులకు క్రమ శిక్షణతో మెలిగే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. గతంలో పూర్వపు జిల్లా కలెక్టరు కోటేశ్వర్‌రావు వారి అబ్బాయిని అంగ్‌వాడీ పాఠశాలలో చేర్పించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. డిఇఒ రంగారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధకృష్ణ అధ్యాపకుడిగా, వైస్ చాన్సులర్‌గా, దౌత్యవేత్తగా, రాష్ట్రపతిగా ఆయన సేవలు నిరుపమానం అనితర సాధ్యమన్నారు. అనంతరం చూపరులను అకట్టుకునేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన 68 మంది ఉపాధ్యాయులకు శాలువలతో సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీ సిఇఒ నసరరెడ్డి, సర్వశిక్ష అభియాన్ పిఒ డా.కె వేణుగోపాల్, డైట్ ప్రిన్సిపాల్ వసుంధరదేవి, డిపూ్యటి డిఇఒ, జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో డా.సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసిన ఇంచార్జీ కలెక్టరు నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ పెద్దలు ఉపాధ్యాయులను దైవంగా చూసేవారని తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయులే విద్యార్థులకు అవసరమైన విద్యాబుద్దులు నేర్పడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఉన్నత విలువలు నేర్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తన జీవితంలో కూడ ఎంతో మంది ఉపాధ్యాయుల కృషి వల్ల ఈస్థాయికి ఎదగడం జరిగిందన్నారు.

## తుంగభద్ర నదికి జలకళ..!

**మంత్రాలయం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నది వరద నీటితో జలకళ సంతరించుకొంది. తుంగభద్ర నది ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షపు నీరు తుంగభద్ర నదిలోకి మంగళవారం వచ్చి చేరాయి. తద్వారా ప్రస్తుతం నదిలో నీరు ప్రవహిస్తూభక్తులకు. ప్రజలకు కనువిందు కలిగిస్తోంది. గత కొన్ని రోజులుగా నదిలో నీరు లేకపోవడంతో శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి కూడా నానా ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా శ్రీ రాఘవేంద్రస్వామి 352వ ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు నదిలో నీరు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే ప్రస్తుతం నదిలో కొంతమేర వరదనీరు ప్రవహిస్తుండడంతో భక్తుల పుణ్య స్నానాలకు ఢోకాలేకుండా పోయింది. అదేవిధంగా రైతులకు సైతం నదిలోకి నీరు రావడంతో ఆరుతడి పంటలు పండించుకోవచ్చని ఆనందం వ్యక్తం చేసున్తున్నారు. తుంగభద్ర నదికి నీరు రావడంతో మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు నదికి ప్రత్యేక పూజలు చేశారు. నదిలోకి వెళ్ళి గంగమ్మకు చీర, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రజలను హెచ్చరించారు.



## రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుంది- మాజీ ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల సెప్టెబరు 5 ప్రభాతవార్త**
రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుంది ఈపాలనను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బీవీ జయ నాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గోనె గండ్ల మండల పరిధిలోని బైలుప్పల గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. రాత్రి అక్కడే భస చేసారు. ఈ సందర్బంగా ఆయన పార్టీ జెండాను ఎగురువేశారు. గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం గంజహళ్లి గ్రామంలో ఆయన పర్యటించారు. శ్రీశ్రీ బడేసాహెబ్ స్వాము దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గ్రామంలో ఆయన పర్యటించి, ప్రజలను ఉద్దేశించి బీవీ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అస్థవ్యస్థంగా



మారిందన్నారు. రాష్ట్రం అప్పుల ఊబీలో కురుకుపోయిందని అన్నారు. రైతువ్యతిరేఖ ప్రభుత్వంగా మారిన వైసీపీ కి ఇక చమరగీతం పాడాల్సిన సమయం దగ్గర పడిందని, ప్రజా సమస్యలను ప్రశ్నింస్తే వారిపై కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన ఉన్నదా లేదా అనే విధంగా తయారైందని రైతులకు ఇంతవరకు ఏ లాంటి మేలు చేసే పని చేయలేదని వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిందన్నారు. ఇక 2024 ఎన్నికలలో వైసీపీ కి వ్యతిరేఖంగా ఓటు వేసి టీడీపీని గెలిపించాలని కోరారు. నిత్యవసర వస్తువులు పెట్రోల్, డీజిల్, ధరలు పెంచడమే గాక కరెంట్ బిల్లులు, బస్‌చార్జీలు పెంచడం దారుణం అన్నారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగులకు నెలకు రూ.3000ప్రతి గ్రామనికి తాగునీటి సమస్య లేకుండా చూస్తామని టీడీపీ హామీ ఇస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదిర్శ తిరుపతయ్యనాయుడు, బసప్ప, బైలుప్పల రాఘవేంద్ర, చిన్ననేలటూరు నాగన్న, కులుమాల రాముడు, రమేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## భారీగా పతనమైన టమోటా ధర..!

**పత్తికొండ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**
మొన్నటి వరకు పలువురు రైతులకు రూ.కోట్లు కురిపించిన టమోటా ధర ఇప్పుడు భారీగా పతనమైంది. గతంలో పత్తికొండ మార్కెట్‌లో కేజీ రూ.200లు వరకు పలికిన టమోటా ధర మంగళవారం కేజీ రూ.5లకు ధర పడిపోయింది. ఒక్కసారిగా పంట దిగుబడి అధికంగా రావడంతో తమకు గిట్టుబాటు ధర దక్కడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కిలో టమోటా ధర రూ.30ల నుండి రూ.50ల వరకు ఉంది.

4లో



## ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు వాయిదా

**కర్నూలు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ జోన్ పరిధిలో కర్నూల్ ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో సెప్టెంబర్ 5వ తేది (మంగళవారం) జరగాల్సిన ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలను కర్నూల్ రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ వాయిదా వేశారు. కర్నూల్ పట్టణంలో కురుస్తున్న భారీ వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్నూల్ రేంజ్ డిఐజి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. సెప్టెంబర్ 5వ తేది (మంగళవారం) జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షల్ని 2023 సెప్టెంబరు 22వ తేదికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీ



దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే ఎస్సై అభ్యర్థులు 2023, సెప్టెంబర్ 22 తేదీన రావాల్సిందిగా కర్నూల్ రేంజ్ డిఐజి యస్. సెంథిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## పంథా మార్చుకున్న.. హోల్‌సెల్ వ్యాపారులు..!

- 30 టన్నుల లారీల్లో నంద్యాలకు యూరియా దిగుమతులు
- యూరియా కావాలంటే 20-20-013 కొనుగోలు చేయాల్సిందే.
- పట్టించుకోని వ్యవసాయ అధికారులు



నంద్యాల పట్టణంలో ఉన్న హోల్‌సెల్ వ్యాపారులు యూరియా దిగుమతుల్లో తమ పంథాను మార్చుకున్నట్లు తెలుస్తోంది. ప్లాంట్‌ల నుండి యూరియా లారీలను నేరుగా నంద్యాల పట్టణానికి దిగుమతి చేసుకొని వ్యాపారం కొనసాగిస్తున్నట్ల తెలుస్తోంది అయితే ఈవిషయం వ్యవసాయ అధికారులక తెలియకుండానే జరుగుతుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈక్రమంలో రిటైల్ వ్యాపారులకు అవసరమైన యూరియా కావాలంటే ఖచ్చితంగా 20-20-013 కాంప్లెక్స్ ఎరువును కొనాలనే నిబంధనను హోల్‌సెల్ వ్యాపారులు పెడుతున్నట్లు అవేద వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్షాలు కురుస్తుండడంతో రైతాంగం వరిపంటతో పాటు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. గతంలో కంటే యూరియా వాడకం రైతుల్లో పెరిగింది. దీంతో రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరా చేయడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి.

**నంద్యాల సిటి, సెప్టెంబరు 5, ప్రభాతవార్తః**
ప్రధానంగా నంద్యాల పట్టణానికి యూరియా వ్యాగన్లలో వస్తుంది. దీంతో వ్యవసాయ అధి కారులు అలాట్‌మెంట్ ప్రకారం 50 శాతం మార్క్‌ఫెడ్‌కు, మిగతా 50 శాతం హోల్‌సెల్, రిటైల్‌వ్యాపారు లకు కేటాయించాల్సి ఉంది. ఈక్రమంలో హోల్‌సెల్ వ్యాపా రులు రిటైల్ వ్యాపారులకు యూరియాను ఇచ్చే సమయంలో చుక్కలు చూపిస్తున్నట్లు సమా చారం. ఒకలారీ యూరియా కావాలంటే మరోకలారీ 20-20 -013 లారీనీ అవసరం ఉన్నా, లేకపోయినా కోనాలనే నిబంధనలు పెడుతున్నట్లు తెలిసిందే. దీంతో ఇటీవల జిల్లా వ్యవసాయ అధి కారులు స్పందించి హోల్‌సెల్ వ్యాపారులతో పాటు రిటైల్ వ్యాపారులకు కూడ వచ్చిన వ్యాగన్లలో యూరియాను పంపిణి చేశారు.

**ప్రతిరోజు 30 టన్నుల లారీలలో యూరియా దిగుమతి:** నంద్యాల పట్టణానికి ప్రతిరోజు 5 నుంచి 10 ముప్పైటన్నుల లారీల యూరియాను హోల్‌సెల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈవిధంగా వస్తున్న యూరియా లారీలు పోర్టుల నుంచి లేదా ప్లాంట్‌ల నుంచి నేరుగా అధికారులకు తెలియకుండా కంపెనీలు పంపిస్తున్నట్లు సమాచారం అయితే హోల్‌సెల్ వ్యాపారులు ఈవిధంగా వస్తున్న యూరియాను రిటైల్

2లో

## వినాయక ఉత్సవాన్ని విజయవంతం చేయండి..

**: ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష**

**కర్నూలు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 26వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేలా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఉత్సవ కమిటీ సబ్యులకు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గణేష్ నిమజ్జనం నిర్వహణ ఏర్పాట్ల పై వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సబ్యులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 26వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవ నిర్వహణ కు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు... కె.సి.కెనాల్ లో విగ్రహాల నిమజ్జనానికి తగినంత నీటి నిల్వలు ఉన్నాయా అని ఇరిగేషన్ ఎస్ఈతో ఇంఛార్జి కలెక్టర్ చర్చించారు. ప్రస్తుతం అయితే నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున, రాబోవు రోజుల్లో పరిస్థితిని బట్టి అంచనా వేయవచ్చని ఎస్ఈ కలెక్టర్‌కు వివరించారు. ఈ అంశం పై తదుపరి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో విగ్రహాలు పెద్ద పెద్దవి కాకుండా అన్ని చోట్ల చిన్న చిన్న మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని



ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, ఫిషరీస్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని ఇంఛార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఘాట్ల వద్ద లైఫ్ జాకెట్లు, బోట్లు, గజఈతగాళ్లు అందుబాటులో ఉండే విధంగా మత్స్య శాఖ అధికారులు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు..

2లో

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

**- మాజీ ఎమ్మెల్యే భూమా**

**నంద్యాల, సెప్టెంబరు 5, ప్రభాతవార్తః**
ఈనెల 8వ తేదిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమానికి నంద్యాల పర్యటనకు వస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన గోస్పాడు, నంద్యాల మండల టిడిపి నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా భూమా మాట్లాడుతూ నంద్యాల్లో శుక్రవారం జరిగే చంద్రబాబు పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పేర్కొన్నారు. పట్టణంలో గాంధీ చౌక్‌లో శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. రాత్రి ఆర్‌కె ఫంక్షన్ హాల్ నందు బస చేసి శనివారం ఉదయం బిసిల సభతో పాటు నాయకులు, కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నంద్యాల పట్టణంలోని కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాబు వలి, పిచ్చికె నాగా ర్జున, జిల్లెల శ్రీరాములు, చింతకుంట్ల విశ్వంతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిల్వర్ జూబ్లీ కళాశాలలో.. అట్టహాసంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కర్నూలు విద్య, సెప్టెంబరు 5, ప్రభాతవార్తః**
స్థానిక సిల్వర్ జూబ్లి కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లస్టర్‌యూనివర్శిటి వైస్ ఛాన్సులర్, ప్రొఫెసర్ డివిఆర్‌స సాయి గోపాల్, విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ శ్రీనివాసులు, రిజి స్ట్రార్ క్లస్టర్ విశ్వవిద్యాలయం వారు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.వివి ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.బివిఆర్ ప్రసాద్‌రెడ్డి అధ్యాపకులు పాల్గొని డా.సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సర్వేపల్లి రాధకృష్ణ గొప్ప విద్యావేత్త, గురువు, భారతదేశానికి ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఎనలేని సేవలు అందించాని విసి తెలియజేశారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయం స్థాయి వరకు గురువులు గౌరవించాలని వారిని అనుసరించాలని మహోన్నత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పాదపూజ ద్వారా గురువులందరిని సత్కరించి, సాంస్కృతిక కార్య క్రమాలు కొనసాగించారు.

## సారూ... ఒకసారి ఇటు చూడరూ...!

సారూ... ఒకసారి ఇటు చూడరూ... ఆ ప్రాంతం మండలకేంద్రం నడిబొడ్డున పది మంది తిరిగే ప్రాంతం. ప్రయాణికుల రాకపోకలు సాధించే బస్టాండ్. ఏంది సారూ ఇది ఇలాంటి చిన్న పనులు కూడా చేయలేరా ఎన్నాళ్లు ఇలా నీరు ఉండిపోవాల్సిందేనా..!

**మిడుతూరు, సెప్టెంబర్05, ప్రభాతవార్త ;**
స్థానికులు, స్థానికేతరులు మధ్య చర్చ. అది ఏమంటే ప్రధాన రహదారిలో మోకాలి లోతు నీరు నిల్వ చేరి అక్కడి నుంచి తరలిపోయే అవకాశం లేకపోవడంతో నీరు నిల్వ చేరి అందరికీ ఇబ్బంది కలుగుతోంది. ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మిడుతూరు బస్టాండు ఆవరణలో వర్షపునీరు నిల్వ చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఆ నీరు పోయే మార్గం ఉన్న కాలువల్లో చెత్తా చెదారం చేరి నిండిపోవడంతో ఎక్కడినీరు అక్కడ నిలిచిపోయింది. అంతేగాకుండా మహిళలు, పిల్లలు అక్కడ జారి కింద పడుతున్నారు. సారూ... కాలువ ద్వారా నీరు పోయే విధంగా చర్యలు తీసుకుంటే సమస్య పరిష్కారమవుతుందని స్థానికులు కోరుతున్నారు. పది మంది దృష్టిలో పడే ఇలాంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేదంటే కొత్త సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, అర్థం చేసుకొని పది మంది సంచరించే ప్రదేశాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాల్సిన అవసరం ఉంది.



# వినాయక ఉత్సవాన్ని విజయవంతం చేయండి..

**(తరువాయి)** పట్టణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా గట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీస్ యంత్రాంగం, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సున్నితమైన ప్రదేశాలలో లా అండ్ ఆర్డర్ కి సంబంధించి ఒక పోలీస్ అధికారి, తహశీల్దార్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మునిసిపల్ కమీషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం విజయవంతంగా నిర్వహించేలా ఉత్సవ సమితి సబ్యులకు పూర్తి స్థాయి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా ఉత్సవ సమితి సబ్యులు కూడా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు.. క్రేన్ ల ఏర్పాటు, తాగు నీరు, శానిటేషన్ తదితర అంశాలకు సంబంధించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తదనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సబ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వినాయక ఘాట్ వద్ద కెసి కెనాల్‌లో నిమజ్జనం చేయడం ఆచారంగా వస్తోందని, ఈసారి కూడా అలాగే జరిగే విధంగా చూడాలని కలెక్టర్ ను కోరారు. ఆంక్షలు లేకుండా పండుగ జరుపుకోవడానికి అవకాశం ఇవ్వాలని ఎస్పీ ని కోరారు. విద్యుత్తు సరఫరా కు సంబంధించి ఆ శాఖ అధికారులు సహకరించాలని కోరారు. ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాలలో కూడా విజయవంతంగా నిమజ్జోత్సవం జరిగేలా అధికారులు సహకరించాలని, హొళగుంద, గోనె గండ్ల మండల కేంద్రాల్లో నిమజ్జనోత్సవం జరుపుకునేందుకు అనుమతినివ్వాలని కలెక్టర్, ఎస్పీలను కోరారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొనగా, సమావేశంలో డిఆర్వో నాగేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్డీవో హరి ప్రసాద్, డిఎంహెచ్వో డా.రామ గిడ్డయ్య,ఎండోమెంట్స్ ఏసి రామాంజనేయులు, జిల్లా ఫిషరీస్ అధికారి శ్యామల, డిఎస్పీ లు, తహసీల్దార్ లు, గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు కృష్ణన్న, నగర అధ్యక్షుడు మోక్షేశ్వరుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ రంగస్వామి, సిటీ జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్, సిటీ వైస్ ప్రెసిడెంట్ హరీష్ బాబు, డిస్టిక్ ఆర్గనైజేషన్ సెక్రటరీ నాగఫణి, ఎమ్మిగనూరు ప్రధాన కార్యదర్శి నరసింహులు, ఆదోని డివిజన్ ఇంఛార్జి నీలకంఠ తదితరులు పాల్గొన్నారు..

## పంథా మార్చుకున్న..హోల్‌సెల్ వ్యాపారులు..!

**(తరువాయి)** వ్యాపారులకు తమకు ఇష్టం వచ్చిన రీతిలో విక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకయూరియా బస్తా కావాలంటే ఒక 20-20-013 రకం ఎరువును కొనుగోలు చేయాలనే నిబంధన పెడుతున్నారు. యూరియా బస్తా ఎమ్మార్పీధరకే ఇస్తున్నప్పటికి 20-20-013పై అదనంగా ఒక్కొక్క బస్తాకు రూ.100లు హోల్‌సెల్ వ్యాపారులు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈక్రమంలో రిటైల్ వ్యాపారులు తప్పని సరి పరిస్థితుల్లో తమ వ్యాపారం కోసం హోల్‌సెల్ వ్యాపారుల వద్ద కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈక్రమంలో రిటైల్ వ్యాపారులు కూడ రైతులకు యూరియా కావాలంటే 20-20-013కాంప్లెక్స్ ఎరువును కొనుగోలు చేయాల్సిందేనని పట్టణంలోని రిటైల్ వ్యాపారులు చెబుతున్నారు. ఈక్రమంలో యూరియా ఒక్కటి మాత్రమే కావాలంటే ఒకొక్క బస్తాకు రూ.300 వరకు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎన్నోసార్లు రిటైల్ వ్యాపారులు జిల్లా వ్యవసాయ కార్యాలయంకు వెళ్లి ప్రత్యేకంగా యూరియాను మాత్రం తమకు కేటాయించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు మాట్లాడుతూ యూరియా లారీలు వ్యాగిన్లలో కాకుండా నేరుగా తమకు తెలియకుండా వచ్చే అవకాశం లేదని తెలిపారు. అయినా ఈవిషయంపై పూర్తిగా దృష్టిసారించి సంబంధిత వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎస్‌డిపిఐ అధ్వర్యంలో 2024 పార్లమెంటు ఎన్నికల వర్కుషాపు

**కర్నూలు న్యూసిటీ,సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** కర్నూలు అర్బన్ ఎస్‌డిపిఐ అధ్వర్యంలో 2024 పార్లమెంటు ఎన్నికల వర్కుషాపు నిర్వహించినట్లు ఏపీ అధ్యక్షులు హఫీజ్ అతావుల్లా ఖాన్ తెలిపారు. కర్నూలు పట్టణంలని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వార్డు నాయకులు ఎస్సీడిపిఐ కర్నాటక రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా.మజాయిద్ పాషా, అప్సర్ కొండలిపేట ఎన్నికల కార్యచరణపై బూత్ అసెంబ్లీ కమిటీలను బలోపేతం చేయడానికి కావాల్సిన ప్రక్రియను రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ ఏపీ ఎన్నికల్లో విజయం సాధించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్, మువవియా, నగర అధ్యక్షులు అష్పాక్ హుస్సేన్, నగర కమిటీ సభ్యులు జలీల్, షఫీ, చాంద్, సలాం, అబ్దుల్లా, రషీద్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయుల సమావేశం

**దేవనకొండ, సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నేడు బుధవారం ఉదయం 10గంటలకు ఆత్మీయుల సమావేశం జరుగునని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేంద్రనాయుడు మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్త హాజరై సమావేశం విజయవంతం చేయాలని కోరారు. ఆత్మీయులు సమావేశంలో భవిష్యత్తు కార్యచరణపై చర్చించడం జరుగుతుందన్నారు.

## శ్రీసుబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్, 05ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## నేత్రదానం మరోకరికి జీవితం

**- నేత్రదానంపై అవగాహన సదస్సు**

**నంద్యాల విద్య,సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తికి కళ్లలేనిదే జీవనం సాగదని కళ్లు లేని అంధులకు నేత్రదానం చేసి వారికి జీవితం ఇచ్చిన వారు అవుతారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు పేర్కొన్నారు. మంగళవారం రావూస్ జూనియర్ కళాశాల యందు సాక్ష్యం దివ్యాంగుల సేవా సంస్థ ఐఎంఏ అధ్వర్యంలో ఈకార్య క్రమాన్ని నిర్వహించారు. డాక్టర్లు నెట్ల మహేశ్వర్‌రెడ్డి, డా.విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రొడ్డ సుంకయ్య, సుబ్బారావులు పాల్గొని ప్రసంగించారు. సమాజంలో చాల మందికి రక్తదానం గురించి మాత్రమే తెలుసునని నేత్రదానం మూలంగా మరోక వ్యక్తికి సమాజంలో జీవితం ఇవ్వోచ్చు అన్నారు. 70 సంవత్సరాల లోపు ఉన్నవారు ఏవరైనా అకస్మాత్తుగా మరణిస్తే వారు నేత్రదానం చేయవచ్చన్నారు. మనిషి మరణానంతరం 6 గంటల్లోపు నేత్రదానం చేయవచ్చన్నారు. నేటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండడం వల్ల సులభంగా కంటిలోని నల్లగుడ్డును మాత్రమే తీసుకోనబడునని అంధులకి గుడ్డును అమర్చి కళ్లు తెప్పించవచ్చని తెలిపారు విద్యార్థులు సభ్యులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లపై అణిచివేత తగదు..

**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:**

ఆశా వర్కర్లపై అణిచివేత తగదని, హర్యానా రాష్ట్రంలో ఆశా వర్కర్లపై జరిగినటువంటి లాఠీ చార్జీలు ఆ రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ చర్యకు దర్పణం పడుతుందని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శివలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దైవందిన్నె వద్ద 5వ తేది జరుగు ఆశా దే కార్యక్రమాన్ని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియచేశారు. భవిష్యత్తులో ఆశా వర్కర్లపై ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సంఘీ భావంగా ఆశా వర్కర్ల అందరికి నిలవాలని పిలునిచ్చారు. ఈకార్యక్రమంలో రంగలక్ష్మి, లింగమ్మ,రాణి,జయమ్మ, వీరేషమ్మ, అనసూయ, నాగమణి, సరస్వతి, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్య,వైజ్ఞానిక తరగతుల వాల్ పోస్టర్‌లు విడుదల

**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:**

సెప్టెంబర్ 8,9,10వ తేదిలలో తిరుపతి నగరంలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ తరగతుల విజయవంతం చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాల్ పోస్టర్‌లను పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ నాయుడు అధ్వర్యంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ పిడిఎస్‌యూ నిర్మాత కామ్రేడ్ జార్జిరెడ్డి జన్మించిన చిత్తూరు జిల్లా కేంద్రంలో తిరుపతి నగరంలో రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయన్నారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని ఈవిద్యా విధానం ద్వారా విద్య కాసాయికరణ ప్రైవేటి కరణ చేస్తూ విద్యా వ్యవస్థను నాశన ం చేయడానికి పూనుకున్నాడన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేఖ విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని, ఈ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నరసింహ రెడ్డి, రాజేష్, శివలింగ, బాషా, మహేష్, శ్రీకాంత్, ఆర్జున్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**బనగానపల్లె, సెప్టెంబర్5,ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాతశాల నందు ప్రధానోపాధ్యాయులు బి.రామకృష్ణ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు తల్లిదండ్రుల తరువాత గురువు స్థానం ఆక్రమించారని అటువంటి గురువు అడుగుజాడల్లో నడిచి విద్యార్థులు ఉజ్వలభవిష్యతు పొందాలని కోరారు.ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు మరియు అగస్త్య ఫౌండేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాముడు,సిబ్బంది తదితరులు పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులకు కానుకలు ఇచ్చి సన్మానించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**బండిఆత్మకూరు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ముందుగా డా.సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, రిటైర్డు టీచర్లు సాన లక్ష్మణస్వామి, నారాయణస్వామిలను శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు



మాట్లాడుతూ సర్వేపల్లి రాధకృష్ణ అదర్శప్రాయుడని ఆయన అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వ్యాసరచన, వకృత్వపు పోటీలు, చిత్రలేఖనం విజేతలకు బహుమతులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు సురేష్, ప్రసాద్, శివరామకృష్ణమాచారి జయమ్మలు

## 21వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ

**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలోని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు 21వ వార్డులో కౌన్సిలర్ దయాసాగర్ అధ్వర్యంలో యూనిట్ ఇంచార్జ్ గడ్డం రవి, వార్డు అధ్యక్షులు హుసేన్ పీరాల అధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలో వస్తే భవిష్యత్తు గ్యారెంటీ అనే పోస్టర్లను అందచేశారు. 21వ వార్డులో ఇంటింటికి ప్రచారం చేస్తూ వైసిపి ఆరాచకాలను తెలుపుతూ టిడిపి ప్రభుత్వం చేసే అభివృద్ధి గురించి వార్డులోని కాలనీ ప్రజలకు తెలియచేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**ఓర్వకల్లు/కోడుమూరు,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** స్థానిక శ్రీ రాముల దేవాలయంలో మంగళవారం ఎస్ఎస్‌కె సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. ఈ శిబిరంలో కర్నూలుకు చెందిన కిమ్స్ ఆసుపత్రి సిఇవో సునీల్ కుమార్,కార్డియాలజిష్టు సి.నాగేంద్ర ప్రసాద్‌లతో పాటు మరి కొంత వైద్య నిపుణులచే ఇక్కడికి వచ్చిన రోగులకు చికిత్సలు చేయించారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు సాగిన వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు ఎస్ఎస్‌కె సమాజ్ కమిటి సభ్యులు జీతూరి రవికుమార్ తెలిపారు. శిబిరంలో గుండె,కంటె వ్యాధులకు సంబంధించిన వాటికి వైద్య పరీక్షలు చేశారు. ఈ పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌కె సమాజ్ అధ్యక్షుడు జీతూరి నాగరాజు,వైస్‌ప్రెసిడెంట్ మిస్కిన్ రాంప్రసాద్,కార్యదర్శి పూలామామిడి వెంకటేశ్వర్లు,యువజన సంఘం అధ్యక్షుడు దగుడు వీరన్న,ఉపాధ్యక్షుడు దగుడు వీరన్న, మిస్కిన్ వెంకటేష్,దమాం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సహారా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**చాగలమర్రి,సెప్టెంబర్5,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాల ఆవరణంలో సహారా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాన్ని వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ ప్రారంభించారు.ఈ సందర్బంగా స్థానిక డిగ్రీ కళాశాలలో 20మంది విద్యార్థులు పట్టణ మరియు తదితర ప్రాంతాలకు చెందిన కొంత మంది యువకులు రక్తదానం చేశారు.సహారా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో సేకరించిన రక్తాన్ని కపడ పట్టణంలోని పోగా పార్వతమ్మ బ్లడ్‌బ్యాంకుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సహారా సోషల్ సర్వీస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ,ఉసేన్ బిలాల్,కార్యదర్శి మహబూబ్ బాషా,కరీముల్లా, కళాశాల ప్రధాన ఆచార్యులు షవుద్దీన్,వాసవి విద్యా సమాజం ఉపాధ్యక్షులు మదాల్లపల్లె సత్యనారాయణ,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ఎస్ రమణగుప్తా,ప్రభుత్వ ఖాజీ యూనస్,మండల కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,నాసీర్,బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జ్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా బిఎస్ఎన్ఎల్ సమస్యలు పరిష్కరించుకొండి

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని బిఎస్ఎన్ఎల్ బకాయి పడ్డ వినియోదారుల సౌకరార్థం మండల న్యాయ సేవాధికార కమిటీ వారిచే కర్నూలు, నంద్యాల జిల్లాలోని కర్నూలు, డోన్, కోవెలకుంట్ల, బనగానపల్లె, ఎమ్మిగనూరు, ఆదోని, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, పత్తికొండ పరిధిలో లోక్ అదాలత్ కోర్టుల యందు 09-09-2023 శని వారం ఉదయం 10 గంటల నుంచి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుంది. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని లోక్ అదాలత్ ద్వారా నోటీసులు పొందిన వినియోగదారులు తమ పరిధిలోని లోక్ అదాలత్ కోర్టులందు హాజరయి తమ బకాయిలను పరిష్కరించుకోగలరు. వినియోగదారులు తమబాకాయిలను ముందుగానే చెల్లించదలిచిన వారు తమ దగ్గరలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నందు సంప్రదించగలరు.వివరాలకు 08518-220721, 278246 అండ్ 221040 సంప్రదించగలరు.

## మహిళా సంరక్షణ కార్యదర్శులతో ఎస్ఐ నాగార్జున సమావేశం

**పగిడ్యాల, సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో పనిచేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులతో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మంగళవారం ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మహిళా సంరక్షణ కార్యదర్శులకు క్రైం, ఎగైనెస్ట్ ఉమెన్, చైల్డ్ మ్యారేజ్, ఫేక్ లోన్ ఆప్, దిశయాప్, ఆన్‌లైన్ ఫ్రాడ్స్ మొదలగు వాటిపైన తగు సూచనలు ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున చేశారు.మండలంలో పనిచేస్తున్న మహిళాసంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని పునీతులు కండి

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

కృష్ణాష్టిమి పండుగను పురస్కరించుకుని స్థానిక జిసిఆర్ ఇంటి వద ఏర్పాట్లు చేసిన వేడుకల్లో పాల్గొని పునీతులకావాలని అ చార్యప్రబోదానంద స్వామి శిష్యులు కోరారు. ప్రతి ఏడాది కోవెలకుంట్ల పట్టణంలో కృష్ణాష్టమి వేడుకల్లో ప్రబోదానంద స్వామి శిష్యుల నేతృత్వంలో ఘనంగా నిర్వహిస్తారు అందులో బాగంగా ఈఏడాది కూడా స్థానిక జిసిఅర్ ఇంటి వద్ద ఉన్న మైదానము ఏర్పాటు చేశామని వారు చెప్పారు. ఈ వేడుకలు నేటి ఉదయం 7గంటల నుండి పూజా కార్యక్రమాలు ప్రారంబించి సాయంత్రము 6గంటల వరకు కొనసాగుతాయని చెప్పారు ఈవేడుకలు 14వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 14వ తేది గురువారము స్వామి వారి పల్లకీ ఊరేగింపుతో ముగుస్తుందని చెప్పారు. కావున పట్టణంలోని శ్రీమహావిష్ణువు భక్తులు పూజా కార్యక్రమమలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## సామాజిక పెన్షన్లు..భద్రతనిస్తాయి..!

**కర్నూలు రూరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

సామాజిక పెన్షన్లు పెన్షన్‌దారులకు ఆర్థిక భద్రతనిస్తాయని ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో రెండు సచివాలయాల పరిధిలో కొత్తగా మంజూరైన 15పెన్షన్లను ఎంపిపి వెంకటేశ్వరమ్మ,ఎంపిడిఓ ఆజాంఖాన్‌లు పెన్షన్‌దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎంపిపి వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పెన్షన్‌ను లబ్దిదారుల ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్లు తీసుకున్న వారు మరణిస్తే వారి స్థానంలో నూతన పెన్షన్లు మంజూరు అయ్యేవన్నారు. పెన్షన్ నగదు కూడా వారి చేతి కందాలంటే పంచాయతీ ఆఫీసుల దగ్గర పడిగాపులు కాయాల్సి వచ్చేదని,ఒక్కొక్కసారి వారు ఎన్నో అనారోగ్య సమస్యలు కూడా ఓర్చుకుని పెన్షన్ల పంపిణీ దగ్గర బారులు తీరిన లైనులో తీసుకునేవారని అన్నారు. సిఎం జగన్ పాదయాత్రలో పెన్షన్‌దారుల ఇబ్బందులు దగ్గరుండి గమనించి రాష్ట్రంలో ఉన్న పెన్షన్‌దారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండ సచివాలయాలను ఏర్పాటు చేసి వాలంటరీల ద్వారా పెన్షన్ సొమ్మును లబ్దిదారుల చేతికి సూర్యుడు ఉదయించకముందే అందరికి అందచేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు ప్రజలు అండగా నిలవాలని ఆమె కోరారు. అనంతరం లబ్దిదారులు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షుడు వాసు,ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి

**- కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ నాయకులు**

**బేతంచెర్ల, సెప్టెంబర్5,ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన శ్రీనివాసులు(16)అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం టీడీపీ,వైఎస్సార్‌సీపీ నాయకులు భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.కాలనీకి చెందిన బాల వెంకటేష్,లక్ష్మిదేవిల కుమారుడైన శ్రీనివాసులు పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.గత రెండు రోజుల క్రితం ఆకస్మికంగా అనారోగ్యానికి గురయ్యాడు.చికిత్స పొందుతూ మృతి చెందడంతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఎప్పుడు అందరితో కలిసి తిరిగే యువకుడు అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న టీడీపీ యువనాయకుడు గౌతమ్‌రెడ్డి,మండల కన్వీనర్ యల్ల నాగయ్య, తిరుమలేష్ చౌదరి,బుగ్గన ప్రసన్న లక్ష్మి,ఆవుల రామకృష్ణ,కౌన్సిలర్ రామాంజనేయులు,వైసీపీ నాయకులు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ముర్తుజావలి,నిరంజన్,మధులతోపాటు పలువురు భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రామాలయంలో ఘనంగా అష్టోత్తర కార్యక్రమం

**నంద్యాల టెక్కె,సెప్టెంబరు 5, ప్రభాతవార్త:**

నంద్యాల పట్టణంలోని రామాలయంలో మంగళవారం వెంకటేశ్వరస్వామికి అష్టదల పాదపద్మారాధన సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీభగవత్ సేవా సమాజ్ అధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. రామాలయంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం భక్తుల కోరికలు నేరవేర్చే కొంగుబంగారం వెంకటేశ్వరస్వామికి 108 స్వర్ణ పుష్పాలతో అష్టోత్తర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటిగా అధినాయకుడు విఘ్నేశ్వరస్వామి వారికి పంచా మృత అభిషేకం, అలంకరణ, హారతి కల్పించారు. మూలవిరాట్‌కు అష్టదల పూజా కార్యక్రమం నిర్వ హించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భగవత్‌సేవా సమాజ్ నిర్వహకులు ఈకార్యక్రమాన్ని జరిపారు

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.లక్ష విరాళం

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్5,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన బి.సత్యనారాయణస్వామి తండ్రి బి.ఉమాపతిస్వామిలు,వారి కుటుంబ సభ్యులతో ఆలయ అభివృద్ధి కొరకు రూ.75వేలు మరియు అన్నదాన సత్రానికి రూ.25వేలు విరాళాన్ని మంగళవారం ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మకు మొత్తం రూ.లక్ష నగదును అందజేశారు.దాత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి పైన భక్తితో,ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయంగా ఈ విరాళాన్ని అందజేయడం జరిగిందని వారు తెలిపారు.అనంతరం దాత కుటుంబ సభ్యులను రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూలమాలలతో శాలువ కప్పి ఆలయ మర్యాదలతో సత్కరించారు.అనంతరం వారితో అమ్మవారికి కుంకుమార్చ,ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం పలికారు.

## సల్లగా చూడాలంటూ చల్లదనం

**దేవనకొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

మండల పరిధిలోని గద్దెరాళ్ల గ్రామంలో వెలసిన మారెమ్మ అవ్వ చల్లగా చూడాలంటూ గద్దెరాళ్ల,పల్లెదొడ్డి మహిళలు ఉదయాన్నే నియమనిష్టలతో ఉండి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాన్ని సమర్పించారు. పల్లెదొడ్డి మహిళలు నైవేద్యాన్ని బోనపు కుండలో ఉంచుకుని పల్లెదొడ్డి నుండి బోనపుకుండలతో బయలుదేరి కాలినడకన గద్దెరాళ్లకు చేరుకుని అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసం మూడవ మంగళవారం చల్లదనం చేయడం ఆనవాయితీ. చల్లదనం చేయడం వల్ల పంటలు సమృద్ధిగా పండుతాయని,పాడి పశువుల అభివృద్ధి పిల్లపాపలతో సుఖసంతోషంగా ఉంటామని ఆ గ్రామస్తుల నమ్మకం. అమ్మవారి చల్లదనం చూడడానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారి మన్ననలు పొందారు. మరెమ్మ అవ్వ చల్లదానానికి ప్రతిఇంటా ఆడపడుచులు రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ చల్లదనం కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ భూపాలుడు బందోబస్తు నిర్వహించారు.

## రైతుబాగుంటే దేశం బాగుంటుంది..

**- యువనేత దర్గప్ప**

**హొళగుంద,సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని యువనేత దర్గప్ప అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి 50మంది రైతులకు నవధాన్యాల కిట్లను అందచేశారు. ఈ సంర్భదంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం,జీవామృతం ద్వారా రైతులు పంటలు పండించాలన్నారు. నవధాన్యాల జీవామృతం ద్వారా పండించాలన్నారు. రైతులు ఎక్కువగా కెమికల్ వాడడం వలన ఏ పంటకు ఏ సమయంలో ఏ మందు వాడాలో తెలియక సతమతమవుతున్నారన్నారు. ప్రతిఒక్కరు ప్రకృతి వ్యవసాయం,జీవామృతం ద్వారా వ్యవసాయానికి అలవాటు పడితే కెమికల్స్ ఎలా వాడాలో తెలుస్తుందన్నారు. అలాగే వ్యవసాయాధికారుల సలహాలు,సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటి నగేష్,రాఘవేంద్ర,రైతులు పాల్గొనా న్నరు.

## మాతా,శిశు మరణాలు నివారించండి

**మద్దికెర,సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** మాతా,శిశు మరణాలు నివారించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు నాగేష్,శ్రీలక్ష్మిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మద్దికెరలో వైద్యులు నాగేష్,శ్రీలక్ష్మిలు ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో భాగంగా అధిక ప్రమాద సంకేతాలు ఉన్న గర్బవతులకు ఉచితంగా టిఫ్ఫా స్కానింగ్,అల్ట్రా సోనోగ్రఫీ స్కానింగ్ ద్వారా గర్బంలోని బిడ్డ లోపాలను గుర్తించి వెంటనే చికిత్స చేయడం ద్వారా మాతా శిశు మరణాలు తగ్గించడానికి ప్రభుత్వం కొత్తగా ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో చేర్చిందన్నారు. ఈ కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను రక్తహీనత మరియు అధిక ప్రమాద సంకేతాలను గర్బవతులకు,చికిత్సలకై కొత్తగా వినియోగించుకోవచ్చని తెలిపారు. సెప్టెంబరు మాసాన్ని పోషణ మాసోత్సవాలుగా నిర్వహించాలని,ప్రజల్లో రక్తహీనతపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ ఆశాలాగిన్లను ప్రతిరోజు ధృవీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,సబ్ యూనిట్ అధికారి వెంకటేశులు,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ భాషా,ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,సూర్యనారాయణ,ప్రకాష్‌రావు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశాలు పాల్గొన్నారు.

## కొంతమంది పగటి కలలు కంటున్నారు..!



**ఆదోని,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

మొఘలులు,మిషనరీలు మరియు బ్రిటీష్‌లు నాశనం చేయలేని సనాతన గురించి కొందరు రాజకీయ నాయకులు పగటి కలలు కంటున్నారని విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రెసిడెంట్ ఎ బసవనగౌడ్,పట్టణ అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు మరియని,చెన్నబసప్పలు అన్నారు. మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు మరియు రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్ యొక్క భాష మరియు స్ఫూర్తిని చూసి ఆశ్చర్య పోయామన్నారు. ఎలాంటి బెదిరింపులు జారీ చేస్తున్నాడో..తన సొంత బలాన్ని..కూడా పరిగణనలోకి తీసుకోలేదన్నారు. అలాంటి బెదిరింపుల పరిణామాలు కూడా తీవ్రంగా ఉంటాయన్నారు. సనాతన ధర్మం ముస్లింలు, మిషనరీలు మరియు బ్రిటీష్ వారి నుండి కూడా సవాళ్లను ఎదుర్కొందని అయినప్పటికీ అది గెలిచిందన్నారు. మొఘలులు,బ్రిటీష్ వారి పాలన కూడా కనుమరుగైందన్నారు. సనాతనాన్ని నాశనం చేయాలని మాట్లాడేవాడు నాశనం అవుతాడని అది గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి హృదయంలో భగవంతుడిని చూసే మతం,ఏర్పడబోయే సమానత్వ సమాజం మరియు దాని ద్వారా సాధించబడే సామాజిక న్యాయం ఎక్కడ నుండి లభిస్తాయన్నారు. ప్రత్యేకమైన అందమైన చిత్రంతో దేశంలో జన్మించిన ఆధ్యాత్మిక ప్రవాహాలలో ద్రావిడ సంస్కృతి కూడా ఒకటన్నారు. సాధువులు, తిరువల్లువర్,ఆళ్వార్లు మరియు నాయన్మార్ల గురించి చదవడం ద్వారా మనమందరం ప్రేరణ పొందుతామన్నారు. ముఖ్యమంత్రి కుమారుడు విచ్ఛిన్నం మరియు విధ్వంసం కాకుండ పరస్పర అంగీకారం మరియు ఐక్యత యొక్క మూలాలను కనుగొనాలన్నారు.

## వైఎస్సార్ భీమా పేదలకు వరం

**దేవనకొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** కుటుంబంలో పెద్దదిక్కు మరణిస్తే వైఎస్సార్ భీమా పథకం ఆ కుటుంబానికి ఒక వరంలాంటిదని వైస్ ఎంపిపి అశోక్ అన్నారు. మండల పరిధిలోని నల్లచెలిమిల గ్రామానికి చెందిన వడ్డే సూరి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందడంతో మంగళవారం ఆ కుటుంబానికి దహన సంస్కరణలకు తక్షణ సహాయం రూ.10వేలు అందచేశారు. ఈ సందర్బంగా వైస్ ఎంపిపి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ భీమా కింద రూ.1లక్ష మంజూరు చేసిందని తక్షణ సహాయం కింద రూ.10వేలు అందించడం జరిగిందని మిగతా రూ.90వేలు నామిని అకౌంట్లో జమవుతాయని తెలియజేశారు. వైఎస్సార్ భీమా పథకం పేదప్రజలకు భరోసా కల్పిస్తూ అండగా నిలుస్తుందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అంధకారంలో.. మొద్దు నిద్రలో ప్రభుత్వం

**- గోవిందు సిపిఎం నాయకులు**

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజులుగా విద్యుత్ సరఫరా ఆగిపోయి రోగులు, పసి పిల్లలు, గర్భిణీలు నానా ఇబ్బందులు పడుతున్నా విద్యుత్ శాఖాధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు కనీస భాద్యతను మరచి మొద్దు నిద్రలో జోగుతున్నారని సిపిఎం పార్టీ నాయకులు గోవిందు తీవ్రంగా విమర్శించారు. సాంకేతిక లోపం వల్ల సోమవారం ఉదయం నుండి ఆసుపత్రిలో విద్యుత్తు సౌకర్యం ఆగిపోయింది. దీంతో వైద్యం కోసం వచ్చిన చిన్న పిల్లలు, గర్భిణీలు, రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించదన్నారు. చీకట్లో గాలి, వెలుతురు లేక రోగులు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఓపి, ల్యాబ్ వద్ద మాత్రమే ఇన్వర్టర్లు ఉన్నాయని, ఎక్స్‌రే, కంటి పరీక్షల కోసం వచ్చిన రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. సెల్ ఫోన్ టార్చ్ లైట్‌లు వేస్తూ రోగులకు మందులు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం వల్ల ఏదైనా ప్రాణహాని జరిగితే దీనికి ప్రభుత్వమే భాద్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రికి జనరేటర్ ఉన్నా అది మరమ్మత్తులో ఉన్నందు వల్ల పని చేయలేకపోతుందని, కావున ప్రజా ప్రతినిధులు స్పందించి జనరేటర్‌ను మరమ్మత్తులు చేయించి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు.

## యాగంటిలో ముగిసిన బహిరంగ వేలాలు

**- గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.2లక్షల పెరిగిన ఆదాయం**

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్5,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం జరిగిన బహిరంగ వేలాలు ప్రశాంతంగా ముగిశాయి.అదే విధంగా ఈ బహిరంగ వేలాలల్లో గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.20,000 ఆదాయం పెరిగింది.ఇందులో భాగంగా జరిగిన బహిరంగ వేలాలు ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,తనిఖీ అధికారి హరిచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.ఈ వేలాల్లో పండ్లు,బొమ్మలను అమ్ముకునే హక్కులను రూ.6.40లక్షలకు మహేం ద్రారెడ్డి దక్కించుకున్నారు.అదే విధంగా ఐస్‌క్రీమ్‌ను అమ్ముకునే హక్కును రూ.2.50లక్షలకు కె.కిషోర్ కుమార్ దక్కించుకున్నారు.అలాగే టెంకాయలను అమ్ముకునే హక్కుకు సరైన పాట రాకపోవడంతో దానిని నిలిపివేయడం జరిగింది.అదే విధంగా ఈ టెంకాయల వేలం ఈనెల 16వ తేదిన నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.అదే విధంగా ఈ వేలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ బెదదల మహేశ్వర్‌రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు హనుమానయ్య,చిన్నపుల్లారెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ,సత్యనారాయణశర్మ,రమేష్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత చేతిల్లోనే దేశ భవిష్యత్

## - కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

**కోడుమూరు,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** యువత చేతిల్లోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కోట్ల విజయభాస్కరరెడ్డి జూనియర్ కళాశాలలో గురుపూజ దినోత్సవంతో పాటు, ఫ్రెస్సర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కోట్ల హర్ష ప్రసంగించారు. విద్యార్థులకు ఇంటర్ చదువుల నుంచే బాగ రాణిస్తే ఉన్నత చదువుల్లో అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారన్నారు. విద్య ఎంతో అత్యంత విలువైనదని, ఈ విద్యను మంచి క్రమ శిక్షణతో అలవర్చుకొని అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలని ఆశాబావం వ్యక్తం చేశారు. విద్యా రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీఠ వేశారని, ఈ రంగం అభివృద్ధికి ప్రతి ఏటా కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాల కంటే వైకాపా ప్రభుత్వ హయంలోనే విద్యా



రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. విద్యార్థుల చదువులు తల్లీదండ్రులకు భారం కాకూడదనే లక్ష్యంతోనే ఎలిమెంటరీ చదువుల నుంచి పిజి వరకు కూడా ప్రభుత్వమే భరిస్తుందని, ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోదించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ కూడా ఇంటర్ చదువులతోనే మొదలవుతుందని, ఇక్కడి నుంచే వారు విద్యపైనే శ్రద్ద చూపించి ఇటు తల్లి దండ్రులతో పాటు మీరు చదివే కళశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఉద్బోదించారు. కోడుమూరు ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు మాట్లాడారు. దేశ భక్తి, విద్యార్థుల భిష్యత్,విద్యలో రానిస్తే కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు కూలంకుషంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ గోట్ల శేఖర్ మాట్లాడుతూ కళాశాలను ఏర్పాటు చేసి నేటికి 14 ఏళ్ల కాలం పూర్తి చేసిందన్నారు. అప్పటి నుంచి నేటి వరకు కూడా తమ కళాశాల విద్యార్థినులు,విద్యార్థులు చదువుల్లో బాగా రానించడమే గాక ఇంటర్ చదువుల్లో ప్రతి ఏటా మండల స్థాయిలో అత్యంత ప్రతిభాపాటవాలను తీసుకువస్తున్నారన్నారు.

**ఇంటర్‌లో మండల స్థాయి టాపర్స్‌కు షీల్డులు బహుకరణ :** గత 2022 - 23 విద్యా సంవత్సరంలో కోట్ల విజయభాస్కరరెడ్డి కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థులైన మౌనిక,వర్షితలు ఎంపీసీ గ్రూపులో 971 మార్కులు సాధించారు. వీరికి ఈ సందర్భంగా వక్తలతో షీల్డులను బహుకరించారు. అదే విధంగా ప్రతి ఏటా కళాశాల విద్యార్థులకు నిర్వహించే ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కూడా షీల్డులను అందజేశారు. అనంతరం కళాశాల విద్యార్థిని,విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అబ్బుపర్చారు. ఈ సమావేశంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి,కళాశాల డైరెక్టర్ ఎం.రవి కాశన్న, ప్రిన్సిపాల్ విజయకుమార్,అద్యాపక బృందం వీరేష్,బజారి,రాకేష్,నాగరాజు,తిరుమల, దస్తగిరి, సుబాహాన్,ఆచారి,శ్రీను,గాయిత్రి,రామక్రిష్ణ,సుదర్శన్,మధు,బాలస్వామి,సుందర్‌రాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో వినూత్న మార్పులు

**-బడి బయట 4 వేల మంది పిల్లలున్నారు వారందరిని బడిలో చేర్పించే బాధ్యత టీచర్లదే - ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టరు**



**నంద్యాల విద్య,సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** విద్యతోనే సమాజంలో వినూత్న మార్పులు సాధ్యమవుతుందని అంకిత భావంతో ఉపాధ్యాయులు సేవలు అందించి చిన్నారుల భవిష్యత్తును ఉన్నతస్థాయికి చేర్చాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. మంగళవారం డా.సర్వేపల్లి రాధకృష్ణ జన్మదినం సందర్బంగా గురుపూజోత్సవ దినోత్సవం రోజు కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిఇఓ సునీత, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మైనార్టీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు అబిబుల్లా, మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజ్, డిప్యూటి డిఇఓ మహాబూబ్ బేగ్, ఎంఇఓలు బ్రహ్మం, శివరాం ప్రసాద్‌తో పాటు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తు నాడు నేడు కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుందన్నారు. జగనన్న అమ్మఒడి, విద్యాకానుక, అణిముత్యాలు తదితర కార్యక్రమాలు చేపట్టి ప్రొత్సాహాన్ని ఇస్తుందన్నారు. గురువు లేనిదే సమాజం లేదని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితులు చదువుకు అటంకం కాకూడదని ప్రభుత్వం సమూలమైన మార్పులు తీసుకువచ్చి అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. విద్య అనేది తరగతి గదుల్లోచదవడమే కాదు ప్రవర్తనలో కూడ మార్పులు రావాలన్నారు. మహిళ చదువుకుంటే కుటుంబమంతా విద్యావంతుల వుతారన్నారు. జిల్లాలో 4 వేల మంది పిల్లలు బడిబయట ఉన్నారని వీరందరిని పాఠశాలల్లో చేర్చే బాధ్యత అందరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఎంత పెద్ద స్థాయిలో వున్న వ్యక్తికైనా ఉపాధ్యాయులు వెనుక ఉంటారన్నారు. అనంతరం 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులను, అతిథులను పాఠశాలల ఉపాధ్యాయులు, ఘనంగా సన్మానించారు.

## మాలపల్లిలో లోపించిన పారిశధ్యం

**- రోడ్డుపైనే ప్రవహిస్తున్న డ్రైనేజీనీరు - అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు - పట్టించుకోని అధికారులు**



**మాలపల్లి(మంత్రాలయం),సెప్టెబంర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో పారిశధ్యం లోపించింది.సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు చెత్త చెదారంతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోంది.తద్వారా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.డ్రైనేజీ కాలువలలో పూడిక తీయకపోవడంతో కాలువలు అన్నీ బ్లాక్ అయిపోయి కాలువలలో ప్రవహించాలి స్న డ్రైనేజీ నీరు నడిరోడ్డుపై ప్రవహిస్తున్నాయి.దీనికితోడు గత మూడు రోజులుగా ఓ మోస్తారు వర్షం కురుస్తుండడంతో వర్షపు నీరుకూడా ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తూ ఇళ్ళలోకి వస్తున్నట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.వర్షపు నీరు,డ్రైనేజీనీరురోడ్డపై నిల్వ ఉండడంతో పందులకు,దోమలకు ఆవాసాలుగా మారి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నట్లు ప్రజలు తెలిపారు.ముఖ్యంగా మలేరియా,డెంగ్యూ,చికెన్‌గున్యా, విరేచనాలు తదితర వ్యాధులకు గురవుతున్నట్లు ప్రజలు తెలియజేశారు.గతంలో పలుమార్లు డ్రైనేజీ కాలువలలో పూడికతీత పనులు చేపట్టాలని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.గ్రామాభివృద్ధికి పాటుపడాలి స్న సర్పంచ్‌లు సైతం ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదంటూ చేతులు ఎత్తేశారు.కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని డ్రైనేజీ కాలువలలో పూడికతీత పనులు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## జాయింట్ కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు

**- అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగింది ; అవార్డు గ్రహీత గౌతమి**



**ఆదోనిటౌన్, సెప్టెంబర్05, ప్రభాతవార్త ;** ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలకేంద్రమైన ఆస్పరి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న కె.గౌతమి (పీజీటీ జువాలజీ) ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం కర్నూలులో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆమె జిల్లా జాయింట్ కలెక్టర మౌర్య, డీఈఓ రంగారెడ్డి చేతులమీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్బంగా అవార్డు గ్రహీత అయిన ఉపాధ్యాయురాలు కె.గౌతమి మాట్లాడుతూ తనకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థినీలు చదువులో రాణించేలా కృషి చేస్తున్నామన్నారు. చదువుతోనే విద్యార్థినీలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ఉపాధ్యాయురాలికి అవార్డు రావడం పట్ల తోటి ఉపాధ్యాయినీలు, కేజీబీవీ పాఠశాల విద్యార్థినీలు హర్షం వ్యక్తం చేశారు.

## కర్నూలు డిఆర్వో బదిలీ

**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా రెవిన్యూ అధికారి పనిచేస్తున్న నాగేశ్వర్‌రావు సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయ్యారు. అనంపురం జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టరుగా పనిచేస్తున్న మధుసూధన్‌రావును కర్నూలు జిల్లా రెవిన్యూ అధికారిగా బదిలీ చేశారు. నాగేశ్వర్‌రావుకు ఇంకా ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు జిఏడిలో రిపోర్ట్ చేయాల్సిందిగా తాజా బదిలీ అదేశాలతో చీఫ్ సెక్రెటరీ డా.జవహార్‌రెడ్డి అదేశించారు.

## నారాయణ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు





**కర్నూలు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** శ్రీ కృష్ణాష్టమినీ పురస్కరిం చుకుని మంగళవారం స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు జరుపుకు న్నారు. స్కూల్ రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మహమ్మద్ అధ్వర్యంలో జరిగిన వేడుకలకు చిన్నారులు శ్రీ కృష్ణ, గోపిక ల వేష ధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ కృష్ణాష్టమి విశిష్టతను చిన్నారులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పోటీలలో చిన్నారులు ఉట్టి కొట్టడానికి పోటి పడ్డారు. ఆనంతరం విద్యార్థుల సాంసృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధ,వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం : వైకుంఠం జ్యోతి



**ఆలూరు,సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలూరు తెదేపా నాయకులు వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతిలు అన్నారు. మంగళవారం మాజీ సిఎం చంద్రబాబునా యుడు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో పలు కార్యక్రమాలకు విచ్చేసిన చంద్రబాబుకు వారు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రానున్న 2024ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని స్థానాల్లో తెదేపా పార్టీ విజయం సాధించి తెదేపా జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## నారాయణ ప్రైమ్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

**ఆస్పరి,సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** నారాయణ ప్రైమ్ స్కూల్ ఆద్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసిన తర్వాత విద్యార్థులు,ఉపాధ్యాయులకు స్వీట్లు అందచేశారు. ఈ సందర్బంగా పాఠశాల హెచ్ ఎం నరేష్ ఆచారి మాట్లాడుతూ అన్ని సేవల కన్నా ఉపాధ్యాయుల సేవ ఉత్తమమన్నారు. నేడు చంద్రుడుపైకి మన భారతీయులు వెళ్లి దేశానికి గర్వించదగ్గ విధంగా చేసిన వారికి సైన్స్ చదువు చెప్పి తయారు చేసినటువంటి ఘనత టీచర్స్‌కే ఉంటుందని దేశం,ప్రపంచంలో ఏది సాధించాలన్నా వారి వెనకాల టీచర్ యొక్క ఫలితం ఉంటుందన్నారు. విద్యార్థులను కింద కూర్చోబెట్టి నిరంతరం నిలబడి విద్యార్థులకు విద్యను అందించే వాడే ఉపాధ్యాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దీప్తి,సతీష్ కుమార్,జోష్న,అంజి,ఈశ్వర్,గాయత్రి,రేష్మ,అంజినమ్మ,పద్మావతి,శ్రీదేవి,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకానికి శ్రీకారం

**-చేతి వృత్తుల పనివారికి ఉచితంగా పనిముట్లు పంపిణి**

**-పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు**

**నంద్యాల,సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ కులవృత్తిదారులు హస్తకళాకారుల వ్యాపారాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకానికి శ్రీకారం చుట్టిందని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు శ్రీనివాసయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి అమలు తీరుపై కమిటీ అధికారులతో అవగాహన కల్పించారు. ఈసందర్బంగా యాన మాట్లాడుతూ జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఈనెల 17న ప్రారంభమయ్యే ఈపథకాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. ఈపథకంపై గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాలు, బ్యాంకర్లు, అందరు కలిసి కట్టుగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. 18 రకాల వృత్తి హస్తకళాకారుల లబ్దిదారులను గుర్తించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన కుల చేతి వృత్తిదారులు అర్హులన్నారు. అర్హులకు సర్టిఫికెట్లు, గుర్తింపుకార్డు, రూ.3 లక్షల వరుకు హామి లేని రుణం, రూ.15 వేల విలువగల ఉచితంగా పనిముట్లు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మిడుతూరు,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలో ని కలమందలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జుననాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయదినోత్సవాన్ని పురష్కారించుకొని విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడిని మరియు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఉప్పరడియా గ్రామానికి చెందిన మహేశ్వర్‌రెడ్డి పాఠశాలకు దేశ నాయకుల చిత్రపటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ‘ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వైవిఎస్’



**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మండలంలోని కనకాద్రిపల్లె జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల తెలుగు పండితులు వైవిఎస్ నారాయణరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇతర ప్రముఖుల అధికారుల చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. దీంతో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న వైవిఎస్ నారాయణరెడ్డిని పలువురు అభినందించారు.

## ఈరన్నస్వామివారి హుండీ లెక్కింపు



**కౌతాళం, సెప్టెంబర్05, ప్రభాతవార్త ;** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ ఈఓ వాణీ, పాలకమండలి చైర్మన్ నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో నగదు రూ.79,75,355, బంగారం 15 గ్రాములు, సిల్వర్ 13 కేజీల 250 గ్రాములు వచ్చిందని ఈఓ తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వినియోగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకటేష్, సేవకులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం ప్యాకెట్లు కలిగి ఉన్న మహిళ అరెస్ట్



**ఆదోనిటౌన్, సెప్టెంబర్05, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని అరుంజ్యోతినగర్ వద్ద మంగళవారం హెచ్.ఉమాదేవి అనే మహిళ 38 కర్ణాటక మద్యం ప్యాకెట్లను గుర్తించి ఆమెను అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్బంగా సెబ్ సీఐ మాట్లాడుతూ ప్రాపర్టీని స్వాధీనం చేసుకుని, ఆమెపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పపరు. అక్రమంగా కర్ణాటక మద్యాన్ని కలిగి ఉన్నన, తరలించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు అక్రమంగా మద్యం సరఫరాగాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీగా పతనమైన టమోటా ధర



**పత్తికొండ,సెప్టెంబర్5,ప్రభాతవార్త:** పత్తికొండ మార్కెట్‌యార్డులో టమోట ధర బహిరంగ మార్కెట్ వేలంలో జత(రెండు గంపలు గంప 25కేజిలు) రూ.30ల నుండి రూ.50లకు పడిపోయింది.దీని ప్రకారం కిలో టమోట ధర రూ.5లకు పడిపోయింది.ఒక్కసారిగా పంట దిగుబడి మార్కెట్‌కు అధికంగా రావడంతో తమకు గిట్టుబాటు ధర దక్కడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వమే టమోటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని వారు కోరుతున్నారు.ఈ ప్రాంతంలోని పాలకులు టమోట జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. టమోట ధరలు ఇలా పడిపోయినప్పుడు ప్రభుత్వం కొనుగోలుచేసి జ్యూస్ ఫ్యాక్టరీకి పంపిస్తే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందని సాగుదారులు తెలుపుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టమోట ప్రాసెసింగ్ కోసం కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీచేసిన రైతుల పట్ల అధికారులు,పాలకులు నిర్లక్ష్యధోరణితో ఉండడం వల్ల ప్రాసెసింగ్ యూనిట్ పై దృష్టిపెట్టడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ ప్రాంత ప్రజలను ప్రభుత్వం,ప్రభుత్వాధికారులు మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు.ముఖ్యమంత్రి ప్రత్యేకంగా నిధులు విడుదల చేసినా టమోట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం ప్రజల మధ్యన బహిరంగంగా చెప్పినప్పటికి కూడా ప్రభుత్వాధికారులు సీఎం మాటను బేఖతారు చేస్తున్నారని రైతులు,పత్తికొండ నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. అందులో మార్కెట్‌యార్డుకు రైతులు,వ్యాపారస్తులు తమ పంటలను తీసుకువస్తే ఫ్లాట్‌ఫారాలు లేకపోవడం వల్ల కొద్దిపాటి వర్షానికే యార్డుకు తీసుకువచ్చిన పంట ఉత్పత్తులు తడిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు మాత్రం కమిషన్లు తీసుకుంటున్నారు తప్ప రైతులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రభుత్వం,ప్రభుత్వాధికారులు స్పందించి మార్కెట్‌యార్డులో మరిన్ని ఫ్లాట్‌ఫారాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## నారాయణలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కర్నూలు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** భారత రత్న, భారతదేశ తొలి ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మాధవ నగర్ జిల్లాలోని నారాయణ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. స్కూల్ రమేష్ కుమార్ ఆదేశాల మేరకు మహమ్మద అధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఉపాద్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేవుడు, గురువు పక్కపక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తానని కబీర్ దాస్ చెప్పారని గుర్తుచేశారు. రాధా కృష్ణన్ జయంతి రోజున రోజువారీ బోధనలు కాకుండా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి తమ పాఠశాల ఉపాధ్యాయుల నుంచి ప్రశంసలు అందుకుంటారనీ తెలిపారు. తమ గురువులను విద్యార్థులు గౌరవంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు, టీచర్స్ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్డినేటర్ అరుణ, వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధ పాల్గొన్నారు.

## పిల్లిగుండ్లలో డెంగ్యూ కేసు నామోదు

**గోనెగండ్ల సెప్టెంబరు 5 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన బాలిక డెంగ్యూ బారిన పడినట్లు వైద్యులు గుర్తించారు. మంగళవారం పిల్లిగుండ్ల గ్రామంలో డెంగ్యూ బారిన పడిన బాలిక ఇంటి పరిసరాలను దోమల మందులతో పిచికారి చేయించి వారికి డెంగ్యూపై అవగాహన కలిపించిన ఆదోని డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా.ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా మాట్లాడుతూ ఇంటి ముందు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాడం వల్ల వ్యాధుల బారిన పడకుండా ఉంటారని ఆయన తెలిపారు.అలాగే గ్రామ ప్రజలకు సిజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది,ఆశావర్కర్లు పాల్గొన్నారు.